# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 30, అక్టోబరు, 2014

మక్కలకు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోళ్లు చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ మంత్రి టి.హరీష్ రావు, మార్క్‌ఫెడ్ యండి దినకర్ బాబు తదితరులతో ముఖ్యమంత్రి గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈసారి వర్షా భావ పరిస్థితుల వల్ల మక్కల సైజు తగ్గింది. దీంతో నాణ్యతా ప్రమాణాలు లేవంటూ కొన్ని చోట్ల మక్కలకు తక్కువ ధర ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు. మక్కల సైజును పట్టించుకోకుండా సరైన ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మక్కలకు మూడు రకాల గ్రేడులుగా విభజించి ధర ఇస్తున్నారు. మూడవ రకం విభాగాన్ని ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొదటి గ్రేడుకు రూ. 1310/-, రెండవ గ్రేడుకు రూ. 1230/- చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మక్కల కొనుగోలులో నిబంధనల సడలింపుకు సంబంధించిన ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేశారు. ప్రతిరోజు మక్కల కొనుగోలును సిఎంఓ నుండి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ బాధ్యతలను ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు అప్పగించారు. నాబార్డు నుండి రూ. 450 కోట్ల రుణం పొందడానికి మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఇస్తూ కూడా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

### ఆదివారం ఛత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రి

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకునేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదివారం ఆ రాష్ట్రానికి వెళుతున్నారు. అక్కడి ముఖ్యమంత్రి, ఇతర అధికారులతో విద్యుత్ కొనుగోలుకు సంబంధించి చర్చలు జరుపుతారు. సోమవారం రెండు రాష్ట్రాల అధికారులు ముఖ్యమంత్రుల సమక్షంలో ఎంఓయు కుదుర్చుకుంటారు.

---

సిపిఆర్ఓ టు సిఎం